## కేసీఆర్ తరఫున మరో రెండు సెట్ల నామినేషన్లు దాఖలు

గజ్వేల్ అర్బన్, నవంబర్ 9 : గజ్వేల్ ఆర్డీవో కార్యాలయంలో గురువారం ఉదయం సీఎం కేసీఆర్ గజ్వేల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. బీఆర్ఎస్ నాయకులు సాయంత్రం కేసీఆర్ తరఫున మరో రెండు సెట్ల నామినేషన్లు వేశారు. గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి సీఎం కేసీఆర్ తరఫున మూడో సెట్ నామినేషన్ వేయగా, కొట్టాల యాదగిరి, తలకొక్కుల దుర్గాప్రసాద్, మాజీ ఎంపీపీ చిన్నమల్లయ్య, కోల సద్గుణ బలపర్చారు. నాలుగో సెట్ నామినేషన్‌ను కొట్టాల యాదగిరి వేయగా, సుమన విజయభాస్కర్‌రెడ్డి, యూత్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, జగదేవ్‌పూర్ జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి బలపర్చారు.



వర్గల్ : సీఎం కేసీఆర్‌కు మద్దతుగా సీతారాంపల్లి నుంచి గజ్వేల్‌కు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

## సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలిపిన ఎర్రవల్లి ఎస్సీలు



ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డికి తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న ఎర్రవల్లి మాదిగ సంఘం నాయకులు

గజ్వేల్ అర్బన్, నవంబర్ 9 : గజ్వేల్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని ఎర్రవల్లి ఎస్సీలంతా సీఎం కేసీఆర్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. గురువారం గజ్వేల్‌లోని కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య ఇంట్లో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిని కలిసి తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీసీ చైర్మన్ మాట్లాడుతూ ఆర్‌అండ్‌ఆర్ కాలనీవాసులకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సమస్యలు పరిష్కరించడంతోపాటు కాలనీని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, ఇస్తారి, చిన్నమల్లయ్య, ఐలయ్య, లక్ష్మణ్, లింగం, ఎల్లయ్య, రాజు, శివయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు ఖాయం.. భారీ మెజార్టే లక్ష్యం



బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, నాయకులు

గజ్వేల్ అర్బన్, నవంబర్ 9 : గజ్వేల్ నుంచి కేసీఆర్ గెలుపు ఎప్పుడో ఖాయమైందని, భారీ మెజార్టే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామని గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, 16వ కౌన్సిలర్ భాగ్యలక్ష్మీదుర్గాప్రసాద్ అన్నారు. గురువారం పట్టణంలో ఎన్నికల సమన్వయకర్తలు, వార్డు కమిటీ సభ్యులతో కలిసి బాలాజీ ఎన్‌క్లేవ్, సిరి ఎన్‌క్లేవ్ కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి కండ్ల ముందు కనిపిస్తున్నదన్నారు. గజ్వేల్ మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు డాకని భిక్షపతి, నాయకులు కాముని మురళి, సమన్వయకర్తలు గాడిపల్లి విజయ్‌కుమార్, పైతర బాల్‌రెడ్డి, ఎండీ బాబు, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# దారులన్నీ గజ్వేల్ వైపే..

జగదేవ్‌పూర్/కొండపాక/మర్కూక్/వర్గల్, నవంబర్ 9 : గజ్వేల్ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ నామినేషన్ దాఖలును పురస్కరించుకొని గురువారం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ప్రతి గ్రామ నుంచి వందలాది ద్విచక్ర వాహనాలపై యువకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లడంతో గ్రామాలు గులాబీమయమయ్యాయి. దారిపొడవునా సీఎం కేసీఆర్ జిందాబాద్, జై తెలంగాణ నినాదాలతో మార్మోగింది. ద్వారా గజ్వేల్‌కు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

**సీఎం కేసీఆర్ నామినేషన్ దాఖలుకు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు**



గజ్వేల్ : సీఎం కేసీఆర్‌తో ప్రజాప్రతినిధులు, నాయకులు



సీఎం కేసీఆర్‌కు బొట్టు పెడుతున్న ఎంపీపీ అమరావతి



సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దేవీ రవీందర్




జగదేవ్‌పూర్ : సీఎం కేసీఆర్‌కు మద్దతుగా గజ్వేల్‌కు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



కుకునూరుపల్లిలో బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

## భారీ మెజార్టీతో కేసీఆర్ గెలవడం ఖాయం

**ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లక్ష్మీకాంతారావు**



ముట్రాజ్‌పల్లిలో మాట్లాడుతున్న ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లక్ష్మీకాంతారావు

గజ్వేల్ అర్బన్, నవంబర్ 9 : గజ్వేల్ నియోజకవర్గాన్ని దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి చేసిన కేసీఆర్ మరోసారి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లక్ష్మీకాంతారావు అన్నారు. గురువారం గజ్వేల్‌లో సీఎం కేసీఆర్ నామినేషన్ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీతోపాటు నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందడమే కాకుండా గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాల్లో అవసరమైన అన్ని ప్రభుత్వ కార్యాలయ భవనాలు, కమ్యూనిటీ భవనాలు, మౌలిక వసతులు ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రజ్ఞాపూర్ నుంచి గజ్వేల్ వస్తుంటే ఒకప్పుడు మూరుమూల గ్రామానికి వచ్చినట్టుగా ఉండేదని, ఇప్పుడు హైదరాబాద్ తరహాలో ప్రధాన రహదారి, రింగురోడ్డు నిర్మించుకోవడం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. సబ్బండ వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసి అన్ని కులవృత్తులకు అవసరమైన చేయూతను కేసీఆర్ అందించారన్నారు. ఇన్ని మంచి పనులు చేసిన కేసీఆర్‌నే ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని తెలిపపారు. కేసీఆర్ భారీ మెజార్టీతో గెలవడం, ప్రతిపక్షాలు ఓటమితో తలదించుకోవడం ఖాయమన్నారు. ఆయ న వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయొద్దీన్, జడ్పీటీసీ మల్లేశం, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నవాజ్‌మీరా, హజ్ కమిటీ సభ్యుడు జాఫర్‌ఖాన్, కౌన్సిలర్ శ్యామలా మల్లేశం, మాజీ కౌన్సిలర్ వసీంఖాన్, నాయకులు దుర్గాప్రసాద్, రోహిత్, రియాజ్ తదితరులు ఉన్నారు.

## గజ్వేల్‌లో బీఆర్ఎస్ భారీ ర్యాలీ

గజ్వేల్ అర్బన్, నవంబర్ 9 : సీఎం కేసీఆర్ నామినేషన్ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, నాయకులు, కార్యకర్తలు గురువారం గజ్వేల్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని కోటమైసమ్మ ఆలయం నుంచి ఐవోసీ వరకు నిర్వహించిన ర్యాలీలో మండల అధ్యక్షుడు బెండ మధు, వైస్ ఎంపీపీ బెల్దె కృష్ణగౌడ్, సర్పంచులు మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌వర్ధన్‌రెడ్డి పాదయాత్రగా నాయకులు, కార్యకర్తలతో కలిసి ముందుకు సాగారు. ములుగు మండలం నుంచి జడ్పీటీసీ జయమ్మాఅర్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో, వర్గల్ మండలం ఎంపీపీ లతారమేశ్, జడ్పీటీసీ బాలుయాదవ్, మర్కూక్ ఎంపీపీ పాండుగౌడ్, జడ్పీటీసీ మంగమ్మారామచంద్రంతోపాటు ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండలాధ్యక్షులు, సర్పంచుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు ర్యాలీగా తరలివెళ్లారు.



గజ్వేల్‌లో ర్యాలీగా తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు